## 70 ఏళ్ల క్రితం ఈ వారం

### సమ్మె

మద్రాసులో ఫ్రీ ప్రెస్ వారి యాజమాన్యాన ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - దినమణి - ఆంధ్రప్రభ అను మూడు పత్రికలు ఇంగ్లీషు, తమిళ, తెలుగు భాషల్లో వెలువడుచున్నవి.

దినమణి అచ్చు ఆఫీసులో పని వారికి, యజమానులకు పొరపచ్చలు వచ్చి ఆ ఒక్క చోటేగాక, పై మూడు ఆఫీసుల పనివారలు సమ్మె చేసినారు.

ఆంధ్రప్రభ వారు మా వద్దకు వచ్చి సమ్మె పరిస్థితులు చెప్పి సమ్మెకు కారణమైన తమిళ, ఇంగ్లీషు అచ్చు ఆఫీసులు యధా ప్రకారం జరుగుతుండడం సమ్మెకు కారణంలేని ఆంధ్రప్రభ మాత్రం నిల్చిపోవడం, తెలుగుదేశానికి కళంకంగా వుందనియు, మంత్రి గిరి గారు కూడా ఊర్లో లేరనియు, వారు

**7-7-1939**

పేజీలు: 16 వెల: అణా

వచ్చిన వెనుక ఏదో ఒక రాజీ కుదురుతుందనియు, అంతవరకూ ఒకవారం రోజులు కొంతమంది కంపోజిటర్లను పంపిన యెడల పత్రిక నిల్చిపోకుండా 4 పేజీలైనా ప్రకటిస్తుంటామనియు చెప్పినారు. రైతు ఉద్యమానికి ఈ పత్రిక ఒక్కటే తోడునీడగా వున్నందునకు, ముగ్గురు కంపోజిటర్లను మా ఆఫీసు నుంచి 29వ తేది పంపుతూ వారం రోజుల్లో వారిని తిరిగి పంపాలని కోరాం. మా సంపాదకుడు రామానాయుడు 2వ తేదీననే మద్రాసు వెళ్లి అక్కడ సమ్మె రాజీకానందున ఆంధ్రప్రభ వారికి మాట ఇచ్చినప్రకారం 7రోజులు కాగానే మా కంపోజిటర్లను 5వ తేది విత్‌డ్రా చేసినారు. ఇక్కడ సమ్మె పరిస్థితులు అక్కడ రామానాయుడికి తెలియదు. అక్కడ విత్‌డ్రా చేసిన సంగతి యిక్కడ తెలియదు. అందువల్ల ప్రెస్ వర్కర్స్ యూనియన్‌వారు తొందరపడి మా ముద్రణాలయం పనివారిచేత 6, 7 తేదులు సమ్మె చేయించారు.

- సంపాదకీయం నుంచి

## అందరికీ గుర్తింపు కార్డు

దేశంలోని పౌరులందరికీ గుర్తింపు కార్డు ఇవ్వాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. 18 ఏళ్లు దాటిన ప్రతి పౌరుడూ ఈ కార్డు ఖచ్చితంగా తీసుకోవాలి. ఇందులో పౌరుల వ్యక్తిగత జీవితానికి సంబంధించిన 16 రకాల సమాచారం నిక్షిప్తమై వుంటుంది. పేరు, వేలిముద్ర, వయస్సు, పుట్టిన తేది, చిరునామా, రక్తం గ్రూపు వంటి వివరాలన్నీ ఇందులో దాగి వుంటాయి. ఇందుకోసం ప్రతి కార్డులో ఒక మైక్రోచిప్ అమరుస్తారు. పోలీసు, ఇన్‌కం టాక్స్ వంటి కొన్ని కీలక విభాగాల అధికారులకు మాత్రమే ఈ సమాచారం కార్డు ద్వారా తెలుసుకొనే వీలు వుంటుంది. ప్రజల నిత్య జీవితావసరాలకు సంబంధించిన ప్రతి అంశానికీ ఇదే కార్డు వాడుకొనే వసతి కల్పిస్తారు. డ్రైవింగ్ లైసెన్స్, రేషన్‌కార్డు, ఇన్‌కమ్ టాక్స్ పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ల ద్వారా లభించే ఎటిఎం కార్డు, క్రెడిట్ కార్డు, ఓటరు కార్డు వంటివాటన్నిటికీ ఇది ప్రత్యామ్నాయంగా పని చేస్తుంది. ఒకే ఒక్క కార్డుతో అన్ని అవసరాలు తీర్చుకోవచ్చు.

మొత్తం 100కోట్లకు పైబడిన ప్రజలకు కార్డులు ఇచ్చి, ఆ సమాచారం మొత్తాన్ని కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తారు. చిరునామా మార్పు వంటివి ఎప్పటికప్పుడు కంప్యూటర్లలో మార్పు చేస్తారు.

ఈ కార్డు వల్ల ప్రజలకు ఎన్ని సౌలభ్యాలున్నాయో, ప్రభుత్వానికి అంతకు రెట్టింపు సౌకర్యాలు కలుగుతాయి. నేర పరిశోధనచాలా సులువై పోతుంది. నేర స్థలంలో దొరికే వేలిముద్రలను కంప్యూటర్లలో పెడితే, దేశంలోని ఏ మారుమూల ప్రదేశంలో వున్నవాడైనా ఇట్టే దొరికిపోతాడు. తీవ్రవాదులు మారు పేర్లతో, మారు వేషాలతో తిరిగే వీలు వుండదు. రోడ్లమీద సోదాలు నిర్వహించే పోలీసులకు ప్రతి పౌరుడూ తన గుర్తింపు కార్డు చూపించాలి. ప్రభుత్వాలు అమలు చేసే పేదరికపు నిర్మూలన కార్యక్రమాలు, సబ్సిడీ పథకాలు దుర్వినియోగం కాకుండా చూడవచ్చు. నిజమైన పేదలకే ప్రభుత్వ సహాయం అందుతుంది. పన్నుల ఎగవేతను నిరోధించడం, బ్యాంక్ అప్పుల వసూలను సులభతరం చేయడం జరుగుతుంది. 2011లో జరగనున్న జనాభా లెక్కల సేకరణతో పాటుగా ఈ కార్డుల తయారీ ప్రక్రియ నిర్వహించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం.

ప్రపంచంలో 56 దేశాలు ఇటువంటి గుర్తింపు కార్డులను నిర్వహిస్తున్నాయి. అందులో చైనా కూడా ఒకటి. ప్రభుత్వ సబ్సిడీ పథకాల దుర్వినియోగం అరికట్టడానికి, నేర పరిశోధనను సులభతరం చేయడానికి ప్రజలందరికీ ఒక గుర్తింపుకార్డు ఇవ్వాలన్న ఆలోచన ఇరవై ఏళ్ల క్రితమే వచ్చింది. అయితే, దానికి అయ్యే ఖర్చు, నిర్వహణకు కావల్సిన కంప్యూటర్ పరిజ్ఞానం వంటి అవరోధాల వల్ల ఇంతకాలం ఆచరణకు రాలేదు. 2003లో, అప్పటి ప్రధాని వాజ్‌పాయి, గుర్తింపు కార్డులను ప్రయోగాత్మకంగా ఇవ్వాలని ఆదేశించారు. ఢిల్లీతోపాటుగా 12రాష్ట్రాలలో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించారు. కానీ వివిధ కారణాల వల్ల వాజ్‌పాయి ఆలోచన అమలు కాలేదు. ఆ పైలట్ ప్రాజెక్ట్ క్రింద మొదటి కార్డును 2007 వరకు ఇవ్వలేకపోయింది ప్రభుత్వం.

కనీసం ఇప్పుడైనాఈ పథకాలన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఇప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నిర్ణయించారు. సాధారణ ప్రభుత్వ అధికారుల వల్ల ఇది అయ్యే పనికాదని ఆయనకు బాగా తెలుసు. అందుకే ఇన్ఫోసిస్ రూపశిల్పులలో ఒకరైన నందన్ నీలేకనిని ఈ ప్రాజెక్ట్ ఛైర్మన్‌గా నియమించారు. సంచలనాత్మక నిర్ణయం ఇది. వ్యాపార రంగంలో అసాధారణ ప్రతిభ చూపే వ్యక్తులకు ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత అప్పచెప్పే ప్రక్రియ అమెరికా వంటి దేశాలలో అమలులో వుంది. మనకిది పూర్తిగా కొత్త. కానీ నందన్ నీలేకని వ్యక్తిత్వం మొత్తం భారతావనికి తెలుసు కాబట్టి, ఈ నిర్ణయాన్ని అందరూ హర్షిస్తున్నారు. ఆయనకు నిజంగా పూర్తి స్వేచ్ఛ ఇస్తే ఈ ప్రాజెక్ట్ అమలు ఖాయంగా జరుగుతుందన్ననమ్మకం ప్రజలందరిలో వుంది.

100కోట్ల మందికి గుర్తింపు కార్డులు ఇచ్చి, ఆ సమాచారమంతటినీకంప్యూటర్లలో నిర్వహించడానికి లక్షాయాభైవేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా. భారతదేశంవంటి వర్ధమాన ఆర్థిక వ్యవస్థలకు ఇది భరించరాని మొత్తంగా కన్పించవచ్చు. కానీ దాని వల్ల కలిగే ప్రయోజనాలతో పోల్చి చూస్తే మాత్రం ఇది లెక్క పెట్టదగిన పెట్టుబడి కాదు. కేంద్రం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా సంక్షేమపథకాలకు, సబ్సిడీలకు, అభివృద్ధి కార్యక్రమాలకు 10లక్షల కోట్ల రూపాయల పైన ఖర్చు పెడుతున్నాయి. ఇందులో 10శాతం కూడా సద్వినియోగం కావడం లేదని, నిజమైన పేదలకు అందడం లేదని రాజీవ్‌గాంధీ నుంచి రాహుల్‌గాంధీ వరకు అందరు జాతీయ నేతలూ ఒప్పుకొంటున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు కార్డులు ఇచ్చి, సక్రమంగా నిర్వహించ గలిగితే ఈ దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు. ఆ మిగులుతో పోలిస్తే, అందుకు అయ్యే ఖర్చు ఎంత స్వల్పమో వివరించి చెప్పనవసరం లేదు.

నందన్ నీలేకని ప్రతిభ దేశానికి తప్పకుండా ఉపయోగపడుతుందని ఆశిద్దాం.

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

### నెల్లూరు ముచ్చట్లు

#### ప్రధాని బహిరంగసభ

ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ 25-7-59వ తేది స్పెషల్ రైలులో నెల్లూరు విచ్చేయుదురు. ఇదివరలో ప్రకటించినట్లు నెల్లూరు రైల్వేస్టేషన్ వద్ద గాకుండా దర్గా మిట్టలోని పోలీసు మైదానంలో ఏర్పాటు చేయబడే బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. రైల్వేస్టేషన్ వద్ద స్థలం చాలదు కాబట్టి, ఈ క్రొత్త ఏర్పాటు జరుగుతున్నది.

#### క్షయాసుపత్రి

ఆసుపత్రి దినం దినం పెద్దదవుతున్నది. రోగుల సంఖ్య గూడా పెరిగిపోతున్నది. రోజుకు దాదాపు 500 మంది ఔట్‌పేషెంట్లు వస్తున్నారంటే దాని అభివృద్ధి వూహించుకోవచ్చు. దీనికంతా ఆకర్షణ డాక్టర్ రాజగోపాలన్

**3-7-1959**

పేజీలు: 12 వెల: 0-3-0

గారి నిరంతర సేవ. పగలు, రాత్రి పని జేస్తున్నారు. కాని రోగుల సంఖ్యకు తగినట్లు డాక్టర్లు లేరు. ఒకరు శెలవు మీద వున్నారు. మరొకరు అనారోగ్యంతో పని జేయలేకున్నారు పాపం. లేడీ డాక్టరుంటే ఉబ్బసపురోగి, ఏమి చేస్తుంది? ఇక మిగిలింది రాజగోపాలన్ గారొక్కరే. వీరొక్కరు ఎంతమంది రోగులకు, ఎన్ని గంటలు విశ్రాంతి లేకుండా చేయగలరు?

#### ముఖ్యమంత్రి డాక్టరేట్ దావా త్రోసివేయబడింది

ఆంధ్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారికి తిరుపతి విశ్వవిద్యాలయం డాక్టరేట్ బిరుదునివ్వడం విశ్వవిద్యాలయ నిబంధనలకు విరుద్ధమని, అది చెల్లనేరదని, పై యూనివర్శిటీ సెనేట్ సభ్యుడు ఎన్.విజయ రాజకుమార్ సంజీవరెడ్డి మీద, విశ్వవిద్యాలయం మీద తెచ్చిన దావా, డిఫాల్టు క్రింద గత 16వ తేది త్రోసి వేయబడింది.

-విమర్శకుడు

## జనవాణి

## కాంగ్రెస్‌ను ఎందుకు పొగడాలి?

నేను నెల్లూరు జూబ్లీ హాస్పిటల్‌లో పేరు ప్రఖ్యాతులు గాంచిన డాక్టర్ అప్పల నరసమ్మ ఇంట్లో పని చేసే వాడిని. 1970 వరకు డాక్టర్ గారి ఇంటికి వచ్చే 'జమీన్‌రైతు' చదివేవాడిని. ఆ తర్వాత బంకుల్లో కొనేవాడిని. ఇప్పుడు చందాదారుడిగా మారాను. గతవారం జనవాణి శీర్షికలో కాంగ్రెస్‌పార్టీకి పత్రిక దూరమవు తున్నట్లు ఒక లేఖ ప్రచురితమైంది. ఇది చదివాక లేఖ వ్రాయాలనిపించింది. ఏసి సుబ్బారెడ్డి హయాంలో కాంగ్రెస్ వేరు. ఇప్పుడు జిల్లాలో కాంగ్రెస్ రాజకీయాలు వేరు. వీరు చేసే తప్పులు ఎత్తి చూపడం తప్పు కానేకాదు. కిలో బియ్యం 40 రూపాయలు. కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు కొండెక్కాయి. దీనికి అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కారణం కాదా? 'జమీన్‌రైతు' వల్లే ఎన్నో లోపాయకారీ రాజకీయాలు, కుంభ కోణాలు జనానికి తెలిసాయి... తెలుస్తున్నాయి.

బాలభాస్కరరావు నెల్లూరు

## వుద్రేకాలకు నిష్కృతి లేదా?

ఈనాడు జనజీవనం వుద్రేకపూరితమై అనేక దుర్ఘటనలతో దినగండం నూరేళ్ళాయుష్షుగా వుంది. అత్యాచారాలు, యాసిడ్ దాడులు, వుగ్రవాద పోరాటాలు, వుద్రేక కామకలాపాలు, ఆత్మహత్యలు, ర్యాగింగ్‌లతో చుట్టూ వున్న సమాజం అట్టుడిగిపోతుంది. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా శాంతిభద్రతల పరిరక్షణలో ముందు నడవవలసిన నాయకత్వ, అధికార వ్యవస్థ, అవకాశవాదం, గ్రూపులలో చిక్కుకపోయారు. భిన్న సంస్కృతుల కలబోత వల్ల మనదేశ ఆదర్శ కుటుంబ వ్యవస్థ పతనమై పోతుంది.

బి.పట్టాభిరామయ్య నెల్లూరు

## నీరు - విద్యుత్ వృధాలు అరికట్టాలి!

నేటి పరిస్థితులలో వినియోగం కంటే పొదుపు చర్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది. నగరాలలో మాత్రమే నీరు-విద్యుత్ వృధా అవుతున్నాయంటే పొరపాటు. ఈ వృధా క్రమేపి గ్రామాలకు సైతం ఆవరించింది. ఇందుకూరుపేట మండల పరిధిలో రోడ్డుకు ఇరువైపులా మంచినీటి పైపు లైన్లు వేశారు. ఇక్కడ వేసిన కొళాయిలకు మూతలు లేకుండా పోవడం వల్ల నీరు వృధాగా పోతుంది. నెల్లూరు నగరంలో పట్టపగలు సైతం వీధిదీపాలు వెలుగుతున్నాయి. పర్యావరణ సమతుల్యత పాటించకపోబట్టే ఈ యేడాది ఇప్పటివరకు వర్షాలు కురవలేదు.

సి.హెచ్.సురేష్‌బాబు నెల్లూరు

## గోపాలరావు మరణం తీరనిలోటు!

'జమీన్‌రైతు' చిత్ర సమీక్షకుడు గ్రిద్దలూరు గోపాలరావు మరణించారన్నవార్త పత్రికలో చదివి బాధపడ్డాను. నేను 'జమీన్‌రైతు' చదవను మొదలు పెట్టే సమయానికే ఆయన కథలు, నాటకాలు, పుస్తకసమీక్షలు ఎన్నో పత్రికలో ప్రచురితమయ్యాయి. తహశీల్దార్‌గా నిప్పువంటి నిజాయితీతో ఆయన పని చేశారు. ఆనాడు రెవిన్యూ వుద్యోగుల చేత దూరదర్శన్, ఆలిండియా రేడియోల్లో నాటకాలు వేయించింది గోపాలరావుగారే. అత్యున్నత సంస్కారం, అత్యున్నత విలువలతోనే కడవరకు జీవించిన ఆయన ఆత్మకు భగవంతుడు చిరశాంతిని ప్రసాదించమని కోరుకొంటున్నాను.

ప్రొ॥నాగరాజరావు హైదరాబాద్

## విద్యుత్‌కోత వేళలు మార్చండి!

ట్రాన్స్‌కో అధికారులు వేళాపాళా లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోత విధిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు విధిస్తున్న కోత గృహ విద్యుత్ వినియోగదారులను బాగా ఇబ్బంది పెడుతుంది. ఐదు గంటలకు విద్యుత్ తీసివేయడం వల్ల నిద్రాభంగం, దోమలతో కుట్టించుకోవడం, స్కూల్ పిల్లలకు అవసరమైన వసతుల కల్పనకు ఇబ్బందిగా వుంటుంది. కోత విధించే ముందు ట్రాన్స్‌కో అధికారులు ఒకసారైనా జనం ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకోవాల్సిన బాధ్యత లేదా? రాత్రిపూట వీళ్లు విధిస్తున్న కోతలు పిచ్చి తుగ్లక్‌పాలనను గుర్తుకు తెస్తున్నాయి. ఉదయం పూట విధిస్తున్న విద్యుత్‌కోత వేళలను 6.30 గంటల నుంచి 8.30 వరకు మార్చుమనవి.

పి.నీరజ కొడవలూరు

# ఎస్ఐల బదలీల్లో రాజకీయం!




జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో పనిచేసే 29 మంది ఎస్ఐలను ఎస్పీ మల్లారెడ్డి బదలీ చేశారు. ప్రజాప్రయోజనార్థం ఈ బదలీలు చేసినట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్న బదలీల్లో పలు మతలబులు జరిగాయి. నెల్లూరు టూటౌన్ ఎస్ఐ మారుతీ ప్రసాద్ తన బదలీ జరగకుండా ఏకంగా ముఖ్య

**జగన్‌చేత చెప్పించిన టూ టౌన్ ఎస్ఐ**

మంత్రి కుమారుడు జగన్ చేత చెప్పించుకొన్నట్లు తెలిసింది. వెంకటాచలం సత్రం ఎస్ఐగా నియమితుడైన కె.ఆర్. కృష్ణారెడ్డి కూడా ముఖ్యమంత్రి పేషీ నుంచే ఫోను చేయించినట్లు తెలిసింది. కప్పరాళ్లతిప్ప ఎస్ఐగా వివాదాస్పదుడైన నెల్లూరు వన్‌టౌన్ ఎస్ఐ వీరేంద్ర బాబును ఎస్పీ ప్రత్యేకంగా నియమించడం విమర్శలకు దారితీసింది. నెల్లూరు త్రీటౌన్ ఎస్ఐగా నియమితుడైన పి.పెంచలరెడ్డికి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి సిఫార్సువల్లే ఈ పోస్టు దక్కినట్లు తెలిసింది. కులం బలంతో నెల్లూరు ఫోర్త్‌టౌన్ ఎస్ఐ వేమారెడ్డి బదలీ వేటు నుంచి తప్పించుకొన్నారు. త్రీ టౌన్ ఎస్ఐగా పనిచేస్తుండిన పి.శ్రీనివాసులురెడ్డిని ఫిఫ్త్‌టౌన్‌కు పంపడం, కావలిలో పనిచేస్తుండిన శ్రీనివాసన్‌ను నెల్లూరు వన్‌టౌన్‌కు రప్పించడంలో నగర సిఐ వీరాంజనేయరెడ్డి తెరవెనుక మంత్రాంగం నెరిపినట్లు విశ్వసనీయ వర్గాల కథనం. అవినీతి, ఆరోపణలు పుంఖానుపుంఖాలుగా వినిపిస్తున్న తడ ఎస్ఐ హరికృష్ణ డబ్బుతోనే తన బదలీ ఆపుకొన్నట్లు చెబుతున్నారు. పోలీసు

తొరవ 14వ పేజీలో



వీఆర్‌సిలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.

# వివేకా రెండు రోజులు అన్నం తినలేదట!

నెల్లూరునగరం, రూరల్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జూన్ 27తేది ఆదివారం విఆర్ కళాశాల మైదానంలో జరిగింది. రెండు నియోజకవర్గాల కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ఆనం వారితో విభేదించి స్వతంత్రపంథా అనుసరిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్ హాజరు కావడం చర్చనీయాంశమయ్యింది. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడిన మాటలు హాజరైన వారిని ఆశ్చర్యపరిచాయి. నగరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 90 ఓట్ల తేడాతో పోలుబోయిన అనిల్ ఓడిపోవడం తనకు చాలా బాధ కల్గించిందని, అన్నం కూడా తినలేక పోయానని వివేకా తనదైన శైలిలో హావభావాలతో చేసిన వ్యాఖ్యలు కార్యకర్తలతోపాటు, అక్కడకు హాజరైన వారికి నోటమాట రాకుండా చేశాయి. ఎంతో బాధపడుతున్నట్లు వివేకా మాట్లాడడం విని మీ వెన్నుపోట్ల వల్లనే కదా అనిల్ ఓడిపోయిందని కార్యకర్తలు గుసగుసలాడుకోవడం జరిగింది. కోటమ్మ అనే

**కార్యకర్తల సదస్సులో తన మనిషి చేత చెప్పించిన ఎమ్మెల్యే!**

మహిళా కార్యకర్త లేచి అనిల్ విజయానికి వివేకానందరెడ్డి ఎంతో కృషిచేశారని, కానీ ఆయన ఓడిపోవడంతో రెండు రోజుల పాటు అన్నం ముట్టలేదని చెప్పడంతో, దీనికి అనిల్ స్పందిస్తూ కోటమ్మా నువ్వు మాత్రం నా కోసం కష్టపడి పనిచేశావు, నీ రుణం ఎలాగైనా తీర్చుకొంటాను అని సమాధానమిచ్చారు. జులై 8న తన నేతృత్వంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నానని అనిల్ సభావేదిక మీద ప్రకటించగానే వివేకా మొహంలో రంగులు మారాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్పీ మేకపాటి .రాజమోహన్‌రెడ్డిలు సాదాసీదాగా వుపన్యసించారు. వివేకానంద రెడ్డి మాత్రం గతంలో కార్యకర్తలను పట్టించుకోకపోవడం తాను చేసిన పొరపాటని, ఇక మీదట అలా జరుగకుండా చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చాడు. నెల్లూరు గ్రామదేవత ఇరగాళమ్మ మొక్కు తీర్చుకోను 30 పొట్టేళ్లను బలి ఇచ్చారట ఆనం కుటుంబ సభ్యులు. వాటితో బిరియాని వండి కార్యకర్తలకు పెట్టారు.




# రోజుకో విద్యార్థి సంఘం నిరసన!

ఏదైనా సమస్యలు తలెత్తినప్పుడు, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల వ్యవహారశైలి బాగా లేనప్పుడు, ప్రజలు వాటి వలన ఇబ్బందులు పడుతున్నప్పుడు ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు నిర్వహించడం పరిపాటి. కాని నగరంలో నేడు వివిధ విద్యార్థి సం

**ఒకేవారంలో రెండుసార్లు స్కూళ్ల మూత**

ఘాల మధ్య నెలకొన్న పోటీ కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడాల్సి వస్తున్నది. పాఠశాలలు తెరచి పట్టుమని పదిరోజులు కాకముందే ఏబీవీపీ 26తేది, టీఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ కలిసి మరొకసారి వారంలో రెండు రోజులు పాఠశాలల బంద్ నిర్వహించారు. ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్న అధిక ఫీజులు, డొనేషన్లను వ్యతిరేకిస్తూ వీరు బంద్ నిర్వహించడాన్ని అందరూ అభినందిస్తున్నారు. అంతవరకు బాగానే వున్నా ఒకే అంశంపై వివిధ విద్యార్థి సంఘాలు పోటాపోటీగా బంద్ నిర్వహించడమే పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందికరంగా మారింది. మరి కొద్ది రోజుల్లో ఎస్ఎఫ్ఐ, మిగిలిన విద్యార్థిసంఘాలు ఇదేవిధంగా బంద్ నిర్వహించే ఆలోచన చేస్తున్నాయట. చేపట్టిన అంశం మంచిదే అయినా పోటీలు పడి బంద్‌లు నిర్వహించడాన్ని మాత్రం నగరవాసులు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థిసంఘాలు తమ పంథా మార్చుకొని ప్రజలు మెచ్చేలా వ్యవహరించాల్సి వుంది.

# బోగస్ కార్డుల ఏరివేతకు కసరత్తు!



ఈసారైనా సక్రమంగా పనిచేస్తారా?

రాష్ట్ర ప్రభుత్వం బోగస్ రేషన్‌కార్డుల ఏరివేతకు ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా రెవిన్యూ యంత్రాంగం ఆ దిశగా కసరత్తు ప్రారంభించింది. తొలుత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని రేషన్‌షాపు డీలర్ల వద్ద వున్న బోగస్ కార్డుల భరతం పట్టాలని ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకొన్నారు. జిల్లాలో కార్డుల జారీకి ఐరిష్ కెమెరాలను ఉపయోగించినా పలువురు రెండు మూడు చోట్ల కార్డులు పొందారు. కార్డులు జారీ చేసిన ఐదేళ్ల తర్వాత అధికారులు బోగస్‌కార్డులున్నాయని ప్రకటించడం వింత అయితే డీలర్లు తమకు తాముగా మండల కార్యాలయాల్లో ఏర్పాటు చేసే బాక్సుల్లో బోగస్‌కార్డులు వేస్తారా అనేది

**ఫలితాలిచ్చేనా?**

కోటి డాలర్ల ప్రశ్న. బోగస్‌కార్డులు జారీ చేసిన రెవిన్యూ యంత్రాంగం చేతికే వీటి ఏరివేత బాధ్యతలు అప్పగించడం హాస్యాస్పదంగా వుంది. వీరెన్ని బోగస్‌కార్డులు వెలికి తీస్తారో వేచి చూడాల్సిందే!

## నెల్లూరులో వుత్తుత్తి శిక్షణ

వాహనాలను నడపాలటే ఎవరికైనా మోజే. ప్రతిఒక్కరూ ద్విచక్ర వాహనాలను, కార్లను నడపడం నేర్చుకొనేందుకు ఆసక్తి కనపరుస్తారు. స్కూటర్లు, బైకల సంగతి ప్రక్కనపెడితే కార్లు డ్రైవ్ చేయడం నేర్పించేందుకు మోటార్ డ్రైవింగ్ స్కూళ్లు ఇబ్బడి ముబ్బడిగా నగరంలో వెలసి వున్నాయి. ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా

తొరవ 14వ పేజీలో

